క్లుప్తంగా

ఎమ్మెల్యేను సన్మానించిన చిన్న తిరుపతిబాలు



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న చిన్నతిరుపతిబాలు

సీఎస్‌పురం: మండలంలోని కొండ్రాజుపల్లి గ్రామానికి చెందిన మేకల చిన్నతిరుపతిబాలును వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి కనిగిరి వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ను కలిశారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అటేలయ్య ఉన్నారు.

ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం తూమాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వర్లు ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం కింద రూ.1.50 లక్షలను సంఘ నాయకుడు జె.కేశవరాజు ఆదివారం అందజేశారు. టీచర్ వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. యూటీఎఫ్ నాయకులు ఉమా మహేశ్వరి, రాజసులోచన, దామచర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

160 మందికి నేత్ర వైద్య పరీక్షలు

టంగుటూరు: రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రావూరి వినీల 36వ జయంతి సందర్భంగా స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 160 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా 110 మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరికి త్వరలోనే గుంటూరు శంకర ఆస్పత్రిలో ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, ఆలకూరపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రావూరి తిరుమల రాధాకృష్ణ, గోపి సాయికృష్ణ, పమిడి సురేంద్ర, బైసాని సుబ్బారావు, శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

పునుగోడును వెలిగొండ పరిధిలో చేర్చాలని వినతి

కనిగిరి రూరల్: మాకేరు వాగుపై మండలంలోని పునుగోడు ఎగువ ప్రాంతంలో ఉన్న పునుగోడు రిజర్వాయర్‌ను వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు విన్నవించారు. పునుగోడు రిజర్వాయర్‌కి వెలిగొండ జలాల సాధన సమితి ఆధ్వర్యంలో సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, రంగనాయకులరెడ్డి, నాయకులు దామిరెడ్డి నాగేంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ అక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహీం తదితరులున్నారు.

ప్రజా వైద్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



టంగుటూరులో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ మాదాసి వెంకయ్య

టంగుటూరు: స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఉచిత ప్రజా వైద్య కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సూచించారు. శనివారం తూర్పునాయుడుపాలెంలో, ఆదివారం స్థానిక పురం సెంటర్లో నిర్వహించిన వైద్య శిబిరంలో 57 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉలవపాడులోని తన ఆస్పత్రితోపాటు ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారు, ఆదాయ పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, సంస్థ ప్రతినిధులు బొడ్డు శ్రీనివాసరావు, దుగ్గిరాల సునీల్, నత్తల హరిబాబు, బుర్రి చంద్ర, మద్దెల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

- ఎమ్మెల్సీ అభ్యర్థులు శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డిలకు అధిక మెజార్టీ రావాలి
- ప్రణాళికాబద్ధంగా పనిచేసి మంచి మెజార్టీ సాధిద్దాం
- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్ర శేఖరరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు కనిగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ వచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు గ్రామాల, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించి ప్రతి ఓటరును కలవాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావించి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించినప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద మనకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. చట్ట సభల్లో సానుకూల దృక్పతంతో వాణి వినిపిస్తేనే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకుడు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో మొత్తం 10072 ఓట్లు ఉన్నాయన్నారు. వైఎస్సార్ టీఎఫ్, అనుబంధ ఉపాధ్యాయ సంఘాలన్నీ సమష్టిగా పనిచేయాలన్నారు. విజయమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. సానికొమ్ము రంగనాయకులరెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, గంగసాని హుసేన్‌రెడ్డి, అత్యాల జఫన్య, చెరుకూరి సతీష్ చౌదరి, ఓకేరెడ్డి, శిగా కృష్ణారావు, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, మాజీ ఎంపీటీసీ జిలానీ, జి. బొర్రారెడ్డి, కోఆప్షన్ రహీం, ఖాజా, పెన్నా వెంకటేశ్వర్లు, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు జాలిరెడ్డి, సిరిస్ నాయడు, గజ్జల తిరుపతిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ఆవుల శ్రీనివాసులరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, బొబ్బా ఓబులరెడ్డి, మలకొండయ్య, వెంకట రామిరెడ్డి, కమ్మినేతి వెంకటేశ్వర్లు, మార్తల సుబ్బారెడ్డి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, స్వర్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి



వెంకటాయపాలెంలో కాఫీ విత్ గృహసారథిలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియమించిన గృహసారథులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. టంగుటూరు మేజర్ పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెంలో గృహసారథులు కత్తి కోటేశ్వరమ్మ, ఏలూరి నరసింహం నివాసంలో కాఫీ విత్ గృహసారథి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ.. ప్రతి గృసారథి వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో పరిశీలించి, అర్హత ఉంటే అధికారులతో మాట్లాడి అందించాలన్నారు. అలాగే ప్రజలకు మంచి జరిగితేనే జగనన్నకు అండగా ఉండాలని తెలియజేయాలని చెప్పారు. అనంతరం కాలనీ వాసులు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరగా.. త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీసీడి ఉదయకుమార్, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి, ఆర్య వైశ్య నాయకులు పేరూరి కమలాకర్, తన్నీరు చిన్న వీరనారాయణ, దాసరి సుబ్బారావు, దుగ్గిరాల పేర్రాజు, బొడ్డు రవీంద్ర, జలదంకి కిషోర్, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆదివారం పామూరుకు చెందిన ఎస్‌కే ఖాజా మస్తాన్ భార్య రహీమున్నిసాకు రూ.6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవవర్ధన్‌రెడ్డి, మాణిక్యరావు, ఖాదర్ బాష, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.సుజాతరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, భారతి, గౌస్‌బీ, కంటు గురవయ్య, దేవరాజ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ



గో పూజ చేస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో గో పూజా చేపట్టారు. ఆదివారం సందర్భంగా నారాయణస్వామి ఆలయంలో అభిషేకం, అర్చన, గోపూజ, మహా నివేదన, పల్లకీ సేవ తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహా నివేదన పూజల్లో భాగంగా భక్తులు పొంగళ్లు చేతబూని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ పూజారులు సత్యనారాయణశర్మ, ప్రసాద శర్మ ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు భక్తులకు వసతి సౌకర్యాలు సమకూర్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి తప్పక ఉన్నత స్థానం లభిస్తోందని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆదివారం రాత్రి పార్టీ జిల్లా రైతు సంఘం అధ్యక్షునిగా నియమితులైన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పదవీ వచ్చేందుకు ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, ఓకేరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, జి.బొర్రారెడ్డి, సర్పంచ్‌లు నాగేంద్రారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, బాలయ్య, మన్సూర్, తొగురు పిచ్చయ్య, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ద్రోణాదుల చెంచులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



కందుకూరులో మా నమ్మకం నీవే జగనన్న స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



గుడ్లూరులో మాట్లాడుతున్న గాజుల కిషోర్



నేకూనాంపురంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

కందుకూరు అర్బన్: పట్టణంలోని నల్లమల్లివారి తోట, ఉప్పుచెరువులో సచివాలయం కన్వీనర్లకు, గృహసారథులకు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, జనార్ధనస్వామి దేవాలయం చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, మీడియా ప్రతినిధి దాసరి మాల్యాద్రి, మాజీ కౌన్సిలర్ గేరా మనోహర్, చనమాల కోటేశ్వర రావు, పంది కోటేశ్వరరావు, కన్వీనర్లు కందుకూరు శ్రీనివాస దీక్షతులు, బూత్ కన్వీనర్ కట్టా శరత్, గృహ సారథులు పాల్గొన్నారు.

గుడ్లూరు: సంక్షేమ పథకాల లబ్ధిని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వివరించాలని వైఎస్సార్ సీపీ సచివాలయ జేసీఎస్ మండల కన్వీనర్ కన్వీనర్ గాజుల కిషోర్, జెడ్పీటీసీ కొర్నిపాటి బాపిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపాలెం, చినలాటరఫి, నాయుడుపాలెం గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ ప్రచార కిట్లను అందచేశారు. మండల అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, మూడు గ్రామాల సర్పంచ్‌లు ఉదయగిరి సీతారావమ్మ, మొగిలి శివపార్వతి, గంగవరపు సుజాత, నాయకులు చల్లా విఘ్నేష్, గంగవరపు నాగేశ్వర రావు, క్రిష్టారెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

ఉలవపాడు: మండల పరిధిలోని ఆత్మకూరు, వీరేపల్లి గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. మండల జేసీఎస్ కన్వీనర్ ధనకోటి మాట్లాడుతూ అర్హులంతా ఐక్యంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కల్పించారు.

వలేటివారిపాలెం: సచివాలయ గృహ సారథులు పార్టీకి రథ సారథులని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు. నేకూనాంపురం సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందరికీ వివరించి అర్హులందరికీ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటూరి హరిబాబు, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అనుమోలు వెంకటస్వామి, మాజీ సర్పంచ్ బొమ్మల మాలకొండయ్య, కంచర్ల కోటయ్య, తోకల నరసింగరావు, కంచర్ల వెంకయ్య పాల్గొన్నారు.

టంగుటూరు గ్రంథాలయంలో 1800 పుస్తకాలు



గ్రంథాలయంలో పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులు

టంగుటూరు: టంగుటూరు గ్రంథాలయంలో 1800 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వినియోగించుకోవాలని జి.వర్ధనరాజు తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వినికిడి యంత్రం పంపిణీ



వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: కొండపి మండలం నేతివారిపాలెం గ్రామానికి చెందిన అలగాయపాలెం మాలకొండయ్యకు ప్రభుత్వం మంజూరు చేసిన వినికిడి యంత్రాన్ని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు చేతులమీదుగా అందజేశారు. మాలకొండయ్య వినికిడి లోపంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు దృష్టికి తీసుకురాగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి మంజూరు చేయించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మన్నం వెంకయ్య, పర్చూరి శ్రీనివాసరావు, దద్దాల మల్లికార్జున, నెన్నూరుపాడు శ్రీనివాసరావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ శివకోటిరెడ్డి, అన్నవరపు అనీల్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నగదు, సరుకులు అందజేత



నగదు, నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దాతలు

పామూరు: అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన పేద కుటుంబానికి అల్ హఖ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నగదు, సరకులు అందజేశారు. పామూరు బెస్తవీధికి చెందిన పశువులేటి విజయకు ఇరువురు సంతానం. చిన్నతనంలోనే నరాల్లో ఏర్పడిన సమస్య కారణంగా ఆమె ఇరువురు సంతానం కాళ్లు, చేతుల చచ్చుపడి మంచానికే పరిమితం కాగా భర్తకూడా చనిపోవడంతో తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటోంది. ఈసందర్భంగా అల్ హఖ్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆదివారం వారి ఇంటికి వెళ్లి రూ.12 వేల నగదు, నిత్యావసరాలు అందజేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



మాట్లాడుతున్న వైఎస్సార్ టీఎఫ్ నాయకులు

ఉలవపాడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్రనాయకుడు కేశవరపుజాలిరెడ్డి అన్నారు. మండల పరిధిలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని, గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సేవా రంగంలో ఉంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు, ప్రజల బాధలు తెలిసిన వ్యక్తులకు టికెట్లు ఇచ్చారని తెలిపారు. 34 ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యతా ఓటును వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట కృష్ణ చైతన్య విద్యాసంస్థల డీన్ రమేష్, నాయకులు ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యం



మాట్లాడుతున్న వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు జాలిరెడ్డి

ఉలవపాడు: విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యమని వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకుడు కేశవరపు జాలిరెడ్డి అన్నారు. స్థానిక సాయి ఒలంపియాడ్ స్కూలులో ఆదివారం జరిగిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మంచిస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ శేషమ్మ, విజేత కళాశాల చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మౌనిక, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక పూజల్లో కుందురు తిరుపతిరెడ్డి దంపతులు, భక్తులు

కనిగిరి రూరల్: కేటీఆర్ స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో విగ్రష్ట ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. నూతన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో విశ్వేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురారోహణం నిర్వహించారు. విశాఖపట్నం, రాజమండ్రి నుంచి వచ్చినపురోహితులు సూర్య నారాయణమూర్తి, సూరిబాబు, సాయికుమార్‌ల ఆధ్వర్యంలో ఎంతో నియమ నిష్ఠలతో పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి శారద దంపతులు, మాజీ మంత్రి ముక్కుకాశిరెడ్డి దంపతులు, సాయిబాబా దేవస్థాన కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం తదితరులు విశిష్ట పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. వచ్చే నెల 3వ తేదీ వరకు విగ్రష్ట ప్రతిష్టా మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

ఉలవపాడు: మండల పరిధిలోని చాకిచర్ల యానాదిసంఘం జీవీవీకె పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని ప్రభుత్వం సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు పోట్లూరి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధాయుడు ఎం ఆంజనేయులు ఈ నెల 8 న పాఠశాలలో మద్యం సేవించి అనంతరం అక్కడే మూత్రం పోసి పడిపోయాడు. విషయం తెలుసుకుని ఎంఈఓ నూకతోటి ప్రసాద్ వెళ్లి పరిశీలించి రిపోర్టు కూడా అందచేశారు. అయినా గిరిజన సంక్షేమ శాఖ కనీస చర్యలు తీసుకోలేదు. గిరిజన సంక్షేమ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.